ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

లింగంపేట, డిసెంబర్ 21 : మండలంలోని నల్లమడుగు పెద్దతండాకు చెందిన ధనావత్ కావేరి (26) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..9 నెలల క్రితం కావేరి భర్త శ్రీనివాస్ ట్రాక్టర్ బోల్తాపడ్డ ఘటనలో మృతి చెందాడు. అప్పటి నుంచి కావేరీ ఇంటి వద్దే ఉంటున్నది. శనివారం ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నది. ఆమెకు ఇద్దరు కుమారులు శ్రీఆదిత్య, శ్రీవిఘ్నేశ్ ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో చిన్నారులు అనాథలుగా మారారు. కావేరి మృతిపై అనుమానం ఉన్నదని కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి తండ్రి కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

నిజాంసాగర్, డిసెంబర్ 21 : మహ్మద్‌నగర్ మండల కేంద్రానికి చెందిన కటికె కపిల్ (28) ఈ నెల 18న ఇంటి నుంచి వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదని, కపిల్ భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

పేకాడుతున్న నలుగురిపై కేసు నమోదు

నిజాంసాగర్/ మోర్తాడ్, డిసెంబర్ 21 : నిజాంసాగర్ మండలంలోని మల్లూరు శ్మశానవాటికలో శనివారం పేకాడుతున్న నలుగురి వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి రూ. 11,540 నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై శివకుమార్ తెలియజేశారు.

కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు దాడిచేశారు. ఈ సందర్భంగా ఐదుగురిని పట్టుకొని వారి నుంచి రూ.8,150 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు.

హోటల్‌పై కేసు నమోదు

కామారెడ్డి, డిసెంబర్ 21 : జిల్లా ప్రొహిబిషన్‌లోని ఎక్సైజ్ అధికారి హన్మంత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి విజయదుర్గ భవాని హోటల్‌పై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా హోటల్ ప్రాంతంలో మద్యం తాగుతున్నారని, ఇందుకుగాను హోటల్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల దృష్టిలో పెట్టుకొని ఏదైనా ఫంక్షన్ హాల్, హోటళ్లలో ఈవెంట్స్ నిర్వహించాలనుకుంటే ఎక్సైజ్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్, సిబ్బంది మైసరాజు, దేవకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఎల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో మన్నె ప్రభాకర్

లింగంపేట/ఎల్లారెడ్డి రూరల్/గాంధారి, డిసెంబర్ 21: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిత్యం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈవో షౌకత్ అలీ సూచించారు. శనివారం లింగంపేట మండలంలోని శెట్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనం పరిశీలించి పాఠశాలలో నిర్వహించిన ఆహారోత్సవం కార్యక్రమంలో తయారు చేసిన పిండి వంటలను రుచి చూశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ సూచించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూశారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని గాంధారి ఎంఈవో శ్రీహరి సూచించారు. గాంధారి కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గది, స్టోర్ రూం పరిశీలించారు.

నేరాల అడ్డుకట్టకు పోలీసుల స్పెషల్ డ్రైవ్

- రైల్వేస్టేషన్, బస్టాండ్‌లో వంద మంది పోలీసుల తనిఖీలు

వినాయక్‌నగర్, డిసెంబర్ 21 : నేరాలను అదుపుచేసేందుకు, పాత నేరస్తుల కార్యకలాపాలను గుర్తించేందుకు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి ఆధ్వర్యంలో సుమారు వంద మంది పోలీసులు శనివారం స్పెషల్‌డ్రైవ్ చేపట్టారు. ఇతర ప్రాంతాల నుంచి దుండగులు వచ్చి తమ వాహనాలను బస్టాండ్, రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ చేసి, నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ట్రైన్లతోపాటు బస్టాండ్ ప్రాంగణం, బస్సులను తనిఖీ చేశారు. ఓ అనుమానితుడిని అదుపులోకి తీసుకోవడంతోపాటు 18 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. స్పెషల్‌డ్రైవ్‌లో సీఐలు, ఎస్సైలతో పాటు 100 మంది సిబ్బంది పాల్గొన్నారు.

రైలులో తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆగని ఆందోళనలు

- అమిత్ షా వ్యాఖ్యలపై దళిత, అంబేద్కర్ సంఘాల ఆగ్రహం
- జిల్లాలో కొనసాగుతున్న నిరసనలు

పొతంగల్‌లో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాల మహానాడు నాయకులు

కోటగిరిలో...

నమస్తే తెలంగాణ యంత్రాంగం, డిసెంబర్ 21: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత, అంబేద్కర్ సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమాలు జిల్లాలో కొనసాగుతున్నాయి. శనివారం పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేయడంతోపాటు అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు.

పొతంగల్, కోటగిరిలో మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు. కోటగిరిలో మాలమహానాడు మండల అధ్యక్షుడు చిన్నసాయన్న తదితరులు పాల్గొన్నారు. బాల్కొండలో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలను ధరించి, అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. వేల్పూర్‌లో దళిత సంఘం ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో అంబేద్కర్ సంఘ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. సాలూరా మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర రహదారిపై కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రహోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనుకను తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

వేల్పూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న దళిత సంఘం నాయకులు

పోలీసులకు ప్రశంసాపత్రాల అందజేత

ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న జిల్లా జడ్జి సునీత కుంచాల

వినాయక్‌నగర్, డిసెంబర్ 21 : పోలీసు అధికారులు, కోర్టులో డ్యూటీ నిర్వహించే పోలీసు సిబ్బంది (కోర్టు మున్షీలు)ని జిల్లా జడ్జి సునీత కుంచాల, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి శనివారం అభినందించారు. ఈ నెల 14న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ శాతం కేసులు రాజీ పడేవిధంగా కృషి చేసినందుకు ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, కోర్టు మున్షీలను ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి, రెండో టౌన్ ఎస్సై యాసిర్ అరాఫత్‌తోపాటు కోర్టు మున్షీలు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు మెస్‌లో భోజనం చేయం

టీయూలో విద్యార్థుల నిరసన

హాస్టల్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

డిచ్‌పల్లి, డిసెంబర్ 21 : టీయూలో సమస్యలు పరిష్కరించాలని, అప్పటివరకు మెస్‌లో భోజనం చేయబోమని విద్యార్థులు స్పష్టం చేశారు. టీయూ న్యూ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు శనివారం నిరసనకు దిగారు. మెస్‌ను బంద్ చేసి సమస్యలు పరిష్కరించాలని, హాస్టల్ ఎదుట భీష్మించుకూర్చున్నారు. వీసీ వచ్చి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చే కదిలేది లేదని నినాదాలు చేశారు. వీసీ నియామకం జరిగి నెలలు గడుస్తున్నా సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయాని అన్నారు. హాస్టల్‌లో రుచికరమైన భోజనం, విద్యుత్, జిమ్, గదుల మరమ్మతులు తదితర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వీసీ యాదగిరిరావు విద్యార్థులో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

ధ్యానంతో ఎన్నో ప్రయోజనాలు

ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

విక్టరీ పాఠశాలలో ధ్యానం చేస్తున్న విద్యార్థులు

వినాయక్‌నగర్/ చందూర్/ ఏర్గట్ల, డిసెంబర్ 21 : ధ్యానంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి రాజారాణి అగర్వాల్ అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా న్యాయవాది పరిషత్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్, న్యాయవాదులు రాజ్‌కుమార్ సుబేదార్, సుదర్శన్ రెడ్డి, ఆశ నారాయణ, అంకిత, జైపాల్, ప్రభాకర్ రెడ్డి, గంగారాం, మధుకర్, శ్రీమాన్, షాదుల్ల, చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. చందూర్ మండలకేంద్రంలోని విక్టరీ పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మెడిటేషన్ డేను నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు విద్యార్థులతో మెడిటేషన్ చేయించి, దాని ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏర్గట్ల జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం కృష్ణాచారి విద్యార్థులతో ధ్యానం చేయించారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న స్నేహ సొసైటీ సిబ్బంది, విద్యార్థులు

స్నేహ సొసైటీలో క్రిస్మస్ వేడుకలు

ఖలీల్‌వాడి, డిసెంబర్ 21 : జిల్లాకేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో సపోజ్ క్రిస్మస్ వేడుకలను శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమాధికారిణి రసూల్‌బీ పాల్గొని వేడుకలు ప్రారంభించారు. కేట్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జార్జి, స్నేహ సొసైటీ సిబ్బంది, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 'జాతీయ గణిత దినోత్సవం'

సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో మ్యాథ్స్ డే అక్షర క్రమంలో కూర్చున్న విద్యార్థులు

రెంజల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో ఆంజనేయులు

పొతంగల్/ సిరికొండ/ శక్కర్‌నగర్/ వేల్పూర్/ మాక్లూర్/ రెంజల్/ డిసెంబర్ 21: ఇండియన్ మ్యాథమెటికల్ జీనియస్ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గణిత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో శంకర్.. హెచ్ఎం సాయిలుతో కలిసి ప్రదర్శనలను పరిశీలించారు. సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో గణితశాస్త్ర వర్క్‌షాప్‌ను ప్రిన్సిపాల్ నర్సయ్య ప్రారంభించారు. విద్యార్థులు మ్యాథ్స్ డే ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. బోధన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత మేళాను నిర్వహించారు. విద్యార్థులు పలు అంశాలపై ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ఎంఈవో నాగయ్య సందర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆరీఫొద్దీన్, నరేందర్, రమేశ్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు అన్నగ్రేస్ తదితరులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలోని కుకునూర్ పాఠశాలలో గణిత దినోత్సవం, రామానుజన్ జయంతిని నిర్వహించినట్లు హెచ్ఎం హరిచరణ్ తెలిపారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీధర్‌రావు, చరణ్ దాస్, సురేశ్, నాగరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్‌లోని బ్లూమింగ్ బడ్స్‌లో విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. కరస్పాండెంట్ ప్రసన్నకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కిశోర్‌కుమార్, జగదీశ్, భూమాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఎదుట నుంచి బైక్ చోరీ

వినాయక్‌నగర్, డిసెంబర్ 21 : నిజామాబాద్ నగర శివారులోని ముబారక్‌నగర్‌లో కృష్ణకు చెందిన బైక్‌ను శుక్రవారం రాత్రి తన ఇంటి ఎదుట నుంచి గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి దుండగులు ఓ బైక్‌పై వచ్చి చోరీ చేసినట్లు ఆనవాళ్లు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:26 Yrs, 6 Ft, B.Tech., MS, SWE, USA, 200K P/A, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి:26 Yrs, 5'9", M.Tech, IIT, Sr.Design Engineer, Bangalore, 27 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★క్షత్రియ:28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 20 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★కాపు:28 Yrs, 5'10", B.Tech., (NIT) SWE, Bangalore, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★మున్నూరుకాపు:27 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★గౌడ్:28 Yrs, 6 Ft, B.Tech, Own Business, Hyd, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★నాయీబ్రాహ్మిణ్: 28 Yrs, 5'7", B.Tech, SWE, Hyd, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★హిందూ-మాల: 28 Yrs, 5'11', B.Tech., SWE, Hyd, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★ హిందూ-మాదిగ: 27 Yrs, 5'9", B.Tech, SWE, Hyd, 60,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229
★ 2nd Match-రెడ్డి:34Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A 10 Cr. ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను
★ రెడ్డి:26 Yrs, 5'6", B.Tech, MS, USA, SWE, 140K P/A, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. (Now in India) 9030315599
★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 15 Lakhs P/A, 15 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★కాపు:24 Yrs, 5'5", B.Tech., SWE, 20 Lakhs, Well Settled గల వధువుకు వరుడు కావలెను. 9701960229
★మున్నూరుకాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
★గౌడ్:24 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 21 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 9248064777
★యాదవ:25 Yrs, 5'4", B.Tech SWE, Hyd, 70,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★Caste No Bar:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 27 Lakhs P/A, Well Settled (Only Dauther) వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★Hindu-మాల: 27 Yrs, 5'3" B.Tech, Sr. Design Engineer, Bangalore, 20 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★Hindu-మాదిగ: 26 Yrs, 5'4", M.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★మున్నూరుకాపు-Caste No Bar-2nd Match: 38 Yrs, 5'3", MBA, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

వేదికలు
★ఫ్రీ: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు'/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. "మా సేవ" మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949
★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

వధువు కావలెను
★CASTE NO BAR:46 Years, Divorced, 5'5", Finanacially Well Settled, Working in MNC, Monthly Salary Rs.1,50,000/- Looking Bride for Suitable decent Family. Direct: 9696756789

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857